మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మంగళవారం 6 ఫిబ్రవరి 2024



# కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి

## - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ఎంపీ రాములుతో కలిసి సెంట్రల్ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సంజయ్ కుమార్ కు గద్వాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం మరియు జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గంలో విద్యభివృద్ధికి జాతీయ విద్యా సంస్థలైన కేంద్రీయ విద్యాలయాన్ని మల్దకల్ మండలంలో, జవహర్ నవోదయ విద్యాలయాన్ని కేటీ దొడ్డి మండలంలో ఏర్పాటు చేయాలని, గద్వాల తాలుక విద్యాభివృద్ధిలో వెనుకబడి ఉందని, సరైన విద్యా సంస్థలు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణమన్నారు. సరైన విద్యా ప్రమాణాలను మా నియోజకవర్గ విద్యార్థులు అందుకోలేక పోతున్నారని, జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేసి విద్యభివృద్ధికి తొడ్పాటును అందించాలని కోరారు. సెంట్రల్ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ప్రత్యేకాధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా

# గ్రామ పంచాయతీల పాలన నిర్వహించాలి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు వారి విధులను,బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ కోరారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామపంచాయతీ నిర్వహణను ఆశమాసిగా తీసుకోవద్దని ,గ్రామ పంచాయతీల సక్రమ నిర్వహణకు సీనియర్ అధికారులను సైతం గ్రామపంచాయతీ అధికారులుగా నియమించడం జరిగిందని, ప్రత్యేక అధికారులు సర్పంచుల కన్నా ఇంకా జాగ్రత్తగా గ్రామపంచాయతీల విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలను సక్రమంగా నిర్వహించే గురుత బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉంచిందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆశయాల కు అనుగుణంగా ఈ నెల 7 నుండి చేపట్టనున్న ప్రత్యేక పారిశుద్ధ డ్రైవ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని కోరారు. గ్రామాలలో తాగునీటికి ఇబ్బంది రాకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని, ఇందుకుగాను ముందు నుండే సరైన విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ముందుగా గ్రామంలో సర్వే నిర్వహించి తాగునీటి విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే గుర్తించి వాటిని ముందే పరిష్కరించుకోవాలని ,అలాగే గడచిన నాలుగైదు సంవత్సరాల లో గ్రామంలో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉత్పన్నమైనట్లయితే వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు వంటి అంశాలపై విశ్లేషణ చేయాలని అన్నారు. అలాగే ఆర్థిక అంశాల పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఆర్థిక అంశాలు నిర్వహించాలని అన్నారు. స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో మాట్లాడడమే కాకుండా, గ్రామస్థాయిలోని అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బందిని భాగస్వామ్యం చేసి మంగళవారం ఒక అవగాహన సమావేశాన్ని నిర్వహించాలని, ఈ సమావేశంలో అన్ని అంశాలు చర్చించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ప్రత్యేక పరిశుద్ధ డ్రైవ్ లో భాగంగా శానిటేషన్ తో పాటు, తాగునీరు ,సాంఘిక దురాచారాలపై అవగాహన కల్పించాలని కోరారు. డిఆర్‌డిఓ యాదయ్య ఉపాధి హామీ పథకం నిర్వహణ ,రిజిస్టర్లు గురించి వివరించగా ,మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకట రమణ ఇంట్రా వాటర్ సరఫరా, నీటి క్లోరినేషన్, నీటి వనరులను శుభ్రపరచడం, రిజిస్టర్ల నిర్వహణపై వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు పంచాయతీ రాజ్ చట్టం, స్టాండింగ్ కమిటీలు, ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు, సమావేశాల నిర్వహణ, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు, విధులు, లేఅవుట్ల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ ,తదితర అంశాలపై కూలంకషంగా వివరించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, హాజరయ్యారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# మధ్యాహ్న భోజన కార్యక్రమం

- సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ తో కలిసి ప్రారంభించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు.ప్రిన్సిపాల్ తో కలిసి భోజనం చేశారు పరీక్షలు దగ్గర పడుతున్న వేళ సుధూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సిపిఎం ట్రస్ట్ చైర్మన్ అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ చిక్కుడు అనురాధ నిర్వహించే సిబిఎం ట్రస్ట్ నుండి విద్యార్థి లకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడమైంది కార్యక్రమంలో గౌరీ శంకర్. కటకం రఘు. మోపటయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్ల

# పట్టాలు చెల్లవు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- అర్ధరాత్రి జర్నలిస్టుల కాలనీ ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించిన దుండగులు
- విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని హామీ
- కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు

**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్ల పట్టాలు చెల్లవు అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ స్థలాలలో ఆదివారం కొందరు దుండగులు అర్ధరాత్రి హద్దురాళ్లను తొలగించి తరలించి, లక్ష్మి కుంటలో వేశారు. విషయం తెలుకున్న జర్నలిస్టులు పోలీసులకు సమాచారం ఇచ్చి ఘటన స్థలం చేరుకొని, హద్దురాళ్లను తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయారు. అక్కడే ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాల ను పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. సోమవారం జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు కలెక్టర్ కు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులు ప్లాట్ లను నిబంధనలు పాటించకుండా ఇచ్చారని కలెక్టర్ సమాధానం ఇవ్వడం తో జర్నలిస్టులు కలెక్టర్ ఛాంబర్ ఎదుట కలెక్టర్, ఎమ్మెల్యే లను గైరవ్ చేసి,బైఠాయించి నిరసన వ్యక్తం చేసి, వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టు కాలనీ ప్లాట్ లలో హద్దురాళ్లను తొలగించిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వనపర్తి సీఐ పురుషోత్తం రావు, ఎస్సై జలంధర్ రెడ్డి ఘటన స్థలం ను పరిశీలించారు. న్యూ జర్నలిస్ట్ కాలనీలో పెరికేసిన రాళ్ల ను మళ్ళీ యథావిధిగా పాతించి ఇవ్వాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని హామీ కలెక్టర్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం నుండి ఈనెల 14వ తేదీ వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకప్ ను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి( అదనపు కలెక్టర్ రెవిన్యూ) కే. సీతారామారావు పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నాగర్ కర్నూల పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకుల సమక్షాన చేపడుతున్న ఈవీఎం ల తనిఖీ కార్యక్రమాల వివరాలను అదనపు కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. భద్రత, తదితర అంశాల ఏర్పాటుపై సూచనలు చేశారు. కేవలం ఈవీఎంల తనిఖీల విధుల కోసం నిర్వహించిన అధికారులను మాత్రమే, అది కూడా ప్రత్యేక పాసులు జారీ చేసిన వారిని మాత్రమే లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టాలని, ఏ ఒక్కరి సెల్‌ఫోన్ లను అనుమతించొద్దని కలెక్టర్ భద్రత సిబ్బందిని ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిన 1300 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రానున్న పది రోజుల్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ ల పూర్తిస్థాయి పనితీరు తనిఖీలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈవీఎంల పనితీరు, మాక్ పోలింగ్ తదితర అంశాల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భద్రపరిచిన వివి ప్యాట్ల గోదామును కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఈవీఎంల ప్రత్యేక ఇంజనీర్ అధికారులు అమోద్ కుమార్, జావిద్ అత్తర్, అనీష్ యాదవ్, ఆర్ శీను వారి బృందం, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జాకిర్ ఆలీ, కార్తీక్ కుమార్, డీటీలు రఘు, బాలరాజ్, ఈడియం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ అర్షద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, కురుమయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# 500 కోట్ల ప్రభుత్వ భూమికి ఏసురు



**- కాందిశీకుల భూమి.... మరోసారి కబ్జా**
**- నాడు ప్రధాని మోడీ జోక్యంతో.....ఆగిన అక్రమ దందా**
**- నేడు దొడ్డిదారిన అదే భూమికి....మళ్లీ అనుమతులు**
**- 9 ఏండ్లకు మళ్లీ ల్యాండ్ మాఫియా అక్రమ దందా.... షురూ**
**- లే అవుట్ అనుమతులను రద్దు చేయాలని కలెక్టర్ కు.... నేనుసైతం ఫిర్యాదు**
**- కాందిశీకుల భూమిని కాపాడే వరకు పోరాడుతా - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్**

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో 500 కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ల్యాండ్ మాఫియా ప్రయత్నాలను ప్రారంభించిందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మహబూబ్ నగర్ పట్టణం రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా 25 ఎకరాల ప్రభుత్వ భూమి, కాందిశికుల భూమిని మరోసారి కబ్జా చేసేందుకు ల్యాండ్ మాఫియా ప్రయత్నిస్తుందని జిల్లా కలెక్టర్ రవి నాయక్‌కు సోమవారం ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో ఈ అక్రమ దందాకు తెరలేపిన ల్యాండ్ మాఫియా, అప్పట్లో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి సదరు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిందని ఆయన అన్నారు. ఈ ల్యాండ్ మాఫియా కబ్జాలపై 2017లో తాను అప్పటి జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్, రాష్ట్ర రెవెన్యూ శాఖ అధికారులతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పిర్యాదు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనీ ప్రధానమంత్రి కార్యాలయం పద్మ అనే డిప్యూటీ సెక్రటరీని ఈ విషయంపై పూర్తి విచారణ జరపాలిసిందిగా ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్ ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఈ యొక్క భూమి ప్రభుత్వ భూమి అని, ఏవ్వక్యూ ప్రాపర్టీ అని, నిర్ధారణకు వచ్చారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ యొక్క ప్రభుత్వ భూమి కబ్జా గురైందని ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవిన్యూ శాఖకు, డిటిసిపికి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు కలెక్టర్ రోనాల్డ్ రోస్ నివేదిక పంపినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ నివేదికలో మున్సిపల్ అధికారులు పాత్ర స్పష్టంగా ఉందని మున్సిపల్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ సిఫార్సు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు. ఇదిలా ఉంటే 2016 నుండి 2018 వరకు ఆగిన సదరు ల్యాండ్ మాఫియా 2021లో మళ్లీ అడ్డదారిన ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. టీఎస్ బైపాస్ పేరిట దొడ్డి దారిన తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి, తిరిగి ఆ భూమిని కబ్జా చేసేందుకు 2021 డిసెంబర్ మాసంలో మున్సిపల్ లేఔట్ ని పొందినట్లు ఆయన తెలిపారు. గతంలో కలెక్టర్ రోనాల్డ్ రోస్ ఈ భూమి ప్రభుత్వ భూమిని కాందిసీకుల భూమి అని నివేదిక సమర్పిస్తే, ఇటీవల వచ్చిన మరో కలెక్టర్ ఇదే భూమికి లేఔట్ పర్మిషన్ ఇస్తూ ల్యాండ్ మాఫియా కు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించారని ఈ సందర్భంగా ప్రవీణ్ ఆరోపించారు. తొమ్మిదేళ్ల తర్వాత ల్యాండ్ మాఫియా దొడ్డిదారిన మళ్లీ లేఔట్ పర్మిషన్ పొందడంపై ప్రవీణ్ ఆందోళన వ్యక్తం చేశరు. ఈ నేపథ్యంలోనే సోమవారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ కలిసి ఈ ల్యాండ్ మాఫియా కు సంబంధించి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రవి నాయక్ ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతానని, అక్రమమని తెలితే లేఔట్ ను రద్దు చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ అక్రమ లేఔట్ ను రద్దుచేసేనుపక్షంలో న్యాయ పోరాటాన్ని చేస్తానని, అవసరమైతే హైకోర్టులో ఈ విషయమై ప్రజా ప్రయోజన వాజ్యం పిల్ దాఖలు చేస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ కబ్జాపై రెవిన్యూ శాఖ అధికారులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ల్యాండ్ మాఫియా పై కూడా స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు. కాందిసీకుల భూమిని కబ్జాకోరాల నుంచి విడిపించడంతోపాటు, ప్రభుత్వ భూమిని కాపాడేందుకు న్యాయ పోరటం కొనసాగిస్తానని ఈ సందర్భంగా దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## గద్దర్ సంస్కరణ సభకు విరాళం అందించిన ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ లో ఈనెల 26న నిర్వహిస్తున్న ప్రజాకవి గద్దర్ సంస్మరణ సభకు సోమవారం తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి 30 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంస్మరణ సభకు రావాలని ఆశాదీప్ రెడ్డి ని ఆహ్వానించారు, ప్రజా కవి గద్దర్ కు కాంగ్రెస్ పార్టీతో ఉన్న సంబంధాన్ని ఆశాదీప్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్, సైదుల్ యాదవ్, అబ్దుల్, శేఖర్, మాలిక్, అంజి, తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలి - జిల్లా ఇంచార్జీ ఎస్పీ రితిరాజ్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఇంచార్జీ ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ రితిరాజ్ ఆదేశానుసారం వనపర్తి అడిషనల్ ఎస్.పి రామదాసు తేజోవత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి జిల్లా నలుమూలల నుండి మొత్తం 02, భూ తగాదా ఫిర్యాదులు 02 అందినట్లు తెలిపారు.

## కన్వకేషన్ న్యాక్‌లకు ఆమోదం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** సోమవారం హైదరాబాద్ లో ఉన్నత విద్యమండలి కాన్ఫరెన్స్ యందు పాలమూరు యూనివర్సిటీ ఈసీ మీటింగ్ నిర్వహించారు. విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్, ఓఎస్డీ వీసీ డా మధుసూదన్ రెడ్డి, ఈసీ మెంబెర్స్ డా కిషోర్, డా నూర్ జహాన్, డా జగదీష్, డా చందోజీ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఈసీ మీటింగ్ లో పలు అభివృద్ధి పనులతో పాటు కన్వకేషన్,న్యాక్ ఆ క్రిడేషన్ మరియు రిజిస్ట్రార్ నియామకం అప్రూవల్ మొదలగు అంశాలు ఈసీ మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకున్నామని వీసీ లక్ష్మి కాంత్ రాథోడ్ తెలిపారు.

## దేవరకద్ర నూతన ఎస్సైగా డి నాగన్న

**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం లో నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న వనపర్తి జిల్లా రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై డి. నాగన్న, సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. దేవరకద్రలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై జి వెంకటేష్ మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలానికి బదిలీ పై వెళ్లారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై డి నాగన్నకు స్థానిక పోలీస్ సిబ్బంది ఎస్ఐకి పూల మొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించరించాలి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో వివిధ ప్రాంతల నుండి ఆసరా పెన్షన్లు 2 ,భూ సమస్యలపై మరియు ఇతర సమస్యలకు సంబంధించి 55, మొత్తం 57 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలలో రెండు స్థానాలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోనికి రావడానికి ప్రతీ కార్యకర్త 10 సంవత్సరాలుగా పోరాటాలు చేసినట్లుగానే, మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కూడా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, బూత్ కమిటీ సభ్యులు సిద్ధంగా ఉండాలని, ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థులు పార్టీ కోసం పనిచేయాల్సిం దేనన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల భాగంగా ఆరు గ్యారంటీలను కూడా త్వరలో అమలు చేస్తారని, రెండు నెలల ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ప్రతిపక్షాల విమర్శలను కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ అన్ని విభాగాల నాయకులు విధిగా ఖండించాలన్నారు, బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి మతిభ్రమించినట్లుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు, అవినీతి బిఆర్ఎస్ పార్టీని పాతరపెట్టిన మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు, 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చారని సాగనంప సమయం ఆసన్నమైంద న్నారు, పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, రాహుల్ గాంధీని ప్రధాని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## నేషనల్ హైవేను మంజూరు చేయాలని నేషనల్ హైవేస్ సెక్రటరీకి ఎమ్మెల్యే వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గద్వాల మీదుగా నేషనల్ హైవేను మంజూరు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ఎంపీ రాములుతో కలిసి నేషనల్ హైవేస్ సెక్రటరీ అనురాగ్ జైన్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గం గుండా వెళ్లే జాతీయ రహదారి 44 నుండి 167 ఎర్రవల్లి చౌరస్తా నుండి రాయచూర్ వరకు వెళ్లే 70 కి.మీ రహదారిని నాలుగు లైన్లతో మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ రహదారి ఏర్పాటుతో గద్వాల జిల్లాకు మూడు రాష్ట్రాలకు సులువుగా అనుసంధానం ఏర్పడుతుందని అభివృద్ధికి తోడ్పాటు ఏర్పడుతుందని నేషనల్ హైవేస్ సెక్రటరీకి వినతిపత్రం ద్వారా కోరారు. ఇందుకుగాను సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ప్రతి కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం!

**- జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు యస్.రాజేందర్ రెడ్డి**




**నారాయణపేట, మేజర్ న్యూస్:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క వర్గాన్ని విస్మరించలేదని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలో విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి చేయడం గురించే ఆలోచించిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలేదు హామీల అమలు కావాలంటే ఎంపి సీట్లు గెలిపించాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని రెండు నెలలు గడిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలే తరిమికొడతారు, కాంగ్రెస్ దొంగ బుద్ధి ప్రజలకు అర్థం అయిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అండగా వుంటానని తెలిపారులిఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ సభ్యుడు మాన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మక్తల్ చిట్టెం రాంమోహన్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి, దేవరకద్ర మాజీ శాసనసభ్యులు అలా వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



**వెల్దండ** మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోనపల్లి గ్రామంలో యంపీపీ ఎస్. పాఠశాలలోనీ విద్యార్థులుసోమవారం. డీఈవోగా. శ్రీకాంత్. మండల విద్యాధికారిగా కళ్యాణ్ ప్రధానోపాధ్యాయులుగా సాయి గణేష్. వీరితోపాటు. 15 మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ ఆధారంగా ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి. మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవడం వలన భవిష్యత్తులో ఉన్నత స్థానం అందిపుంచుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పావని, యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సురేష్‌కు సన్మానం



**వెల్దండ :** మండల కేంద్రానికి చెందిన సింగరాజు సురేష్ ఇటీవల వెలువడిన వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగాల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టాప్ నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించాడు ఉద్యోగం సాధించిన సురేష్ ను తన నివాసంలో సోమవారం మండల సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హమీద్, రాజు, కష్టాలు, శ్రీనివాస్, మారేపల్లి శ్రీను, అల్లాజి, మహేష్, మారేపల్లి లోకేష్, అంజి, కిషన్, పుట్ట శివ, భరత్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో ఈ నెల 6వ తేదీ మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా పాఠశాల స్థాయి క్రీడల వార్షిక సమీక్ష 2023-24 సంవత్సరానికి సంబంధించిన సమావేశం నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖఅధికారి డా. %వీ%. గోవింద రాజులు సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని, జిల్లా పరిషత్ హై స్కూల్, %+ూఋ%. హైస్కూల్ %ఖ+దీఎ%, మోడల్ స్కూల్, %=ఎవీ%, ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ సమీక్ష సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. అందరూ మంగళవారం ఉదయం10 గంటలకు లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే సమీక్ష సమావేశానికి హాజరు కావలనీ కోరారు. సమీక్ష సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా %ూ+ఖీ% సెక్రెటరీ %వీ%.పాండు ను కోరారు.

## ప్రజలకు ఉత్తమ సేవలు చేసిన సర్పంచులకు అయిజ ఎంపిడిఓ ఆఫీసులో సన్మానం



**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు సోమవారం రోజున ఎంపిడిఓ ఆఫీస్ లో ఎంపిడిఓ సాయిప్రకాశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యిన సంకపురం రాముడు సర్పంచ్ లకు సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. భారాస ప్రభుత్వంలో మీరు ప్రజాప్రతినిధులుగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం అనేది మీకు దక్కిన అదృష్టంగా మనం భావించుకొవచ్చు అని అలాగే మీరు అధికారంలో నుండి ప్రక్కకు తప్పుకున్న ప్రజలకు మీ వంతు సేవలు అందిస్తూ ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాయి ప్రకాష్, సంకపురం రాముడుతో పాటు ఎంపిపి నాగేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ సెక్రెటరీలు, ప్రజలు ఉన్నారు.

## విద్యాబోధన ప్రయోగాలతో జరపాలి - డీఈవో డా ఎం గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జీవ,భౌతికశాస్త్ర పాఠ్యాంశాల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచేలా సైన్సు ఉపాధ్యాయుల విద్యా బోధన ప్రయోగాలతో జరగాలని డీఈవో డాక్టర్ గోవిందరాజులు అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైన్స్ అకాడమీ వారి సహకారంతో జిల్లాలోని జీవశాస్త్రం, భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా తరగతులను సోమవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల జిల్లాస్థాయి భౌతిక రసాయన, జీవశాస్త్ర ప్రయోగాల శిక్షణా తరగతులను డీఈఓ గోవిందరాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ రసాయన, జీవశాస్త్ర ప్రయోగాల ప్రయోగాల ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధన చేయడం లో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యం పెరుగుతుందని, తద్వారా మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఐదు రోజుల శిక్షణలో ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లా విద్యా శాఖ, సైన్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో శిక్షణ తరగతులకు హాజరు కావాలన్నారు. తరగతి గదిలో ప్రయోగాలు చేయడం వల్ల విద్యార్థులు వాస్తవ-ప్రపంచ అనువర్తనాలు మరియు ఫలితాలను చూడడం ద్వారా సైద్ధాంతిక భావనలను బాగా అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందన్నారు. సైన్స్ ల్యాబ్‌లు విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవాలను అందిస్తాయని, శాస్త్రీయ భావనలతో చురుకుగా పాల్గొనడానికి, ప్రయోగాలు చేయడానికి మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వీలు కల్పిస్తాయన్నారు. గతంలో పాఠశాలలకు అందించిన సైన్స్ పరికరాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సైన్స్ మానవుల నిత్య జీవితంలో భాగమైందని అందుకు విద్యార్థి దశ నుండి సైన్స్ పై మక్కువ పెంచేలా సైన్స్ ఉపాధ్యాయులు చొరవ చూపాల్సి ఉంటుందన్నారు. ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్నటువంటి జీవశాస్త్ర మరియు భౌతిక రసాయన శాస్త్రల ప్రయోగ కృత్యాలను ఉపాధ్యాయులు మొదటిరోజు వర్క్ షాప్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, సైన్స్ అకాడమి మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ ఎస్.రేవతి, సత్యానందం, శోభారాణి, భౌతిక రసాయన జీవశాస్త్ర ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలి

### - బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బడ్జెట్ కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల విద్యా వనరులకేంద్రం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన బీసీ సేన నాయకుల సమావేశం లో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలప్రచారం లో బీసీ డిక్లరేషన్ సభ లో ప్రకటించిన ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు లో బీసీ లకు రూ. 20వేల కోట్ల తో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వంద శాతం సబ్సిడీ తో కుల వృత్తులవారికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. బీసీ కుల గణన చేపడతామని ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని , త్వరతగతిన కుల గణన చేపట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వహయంలో రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్‌ల ద్వారా రుణాలివ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు ఎనిమిది స్థానాలు కేటాయించి సామజిక న్యాయం చేయాలని, బీసీలను విస్మరిస్తే తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బీసీసేన మండలఅధ్యక్షులు బొల్లె మోని నిరంజన్,విద్యార్థి సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం నాయకులు, రామస్వామి, కట్ట మురళి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, మండల కార్యదర్శి సురభి రఘు, ఆంజనేయులు, పవన్ గౌడ్, రాణా ప్రసాద్ పాల్గొన్నారు.

## కంపచెట్లు తొలగించి,వీధిదీపాలు వెలిగించాలని వినతి : అఖిలపక్షం నాయకులు




**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న అధికారులకు అభినందనలు తెలుపుతూ అలాగే అయిజలో పరీతంగా పెరిగిపోయిన కంప చెట్లను తొలగించి వీధిదీపల్ లేక భయానకంగా మారిన వీధుల్లో వీధి దీపాలు వెలిగించి అయిజను శోభియమానంగా వెలిగించగలరని ఐజ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించిన అఖిలపక్షం నాయకులు, అలాగే రానున్న నెలలో శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా తప్పకుండా తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ కంపచెట్ల మధ్యన అసాంఘిక కార్యకాలపాలు జరిగే ఆస్కారం ఉన్నది కనుక అధికారులు అప్రమత్తమై తగిన ఏర్పాట్లు అభ్యర్థులు చేయాలని తెలిపారు. అయితే ఐజలో ఇదివరకే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విన్నవించిన ఎలాంటి స్పందన రాలేదని ఈసారైనా తప్పకుండా విధి దీపాలు ఏర్పాటు చేయాలని మరొకసారి గుర్తు చేశారు. అలాగే ఐదు నుండి కర్నూలు వెళ్లే రహదారిలో చిన్నతండ్రపాడు రోడ్డు దగ్గర రోడ్డు దగ్గర వీధి దీపాలు లేక బస్సు దిగిన వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అక్కడ తప్పక వీధి దీపాలు ఏర్పాటు చేయాలి అలాగే పలు వీధుల్లో ఏర్పాటు చేయాలని కమిషనర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు, టిఆర్ఎస్ నాయకులు అంజి, నాయకులు మాదన్న, కాంగ్రెస్ నాయకులు సాంబశివుడు, టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## ఈనెల 16న జరిగే కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు నాగర్ కర్నూలు మండలం పెద్ద ముద్దనూరు పి పి యూనిట్ పిఎస్సి డాక్టర్లకు డాక్టర్ కృష్ణ డాక్టర్ నారాయణస్వామి లకు సమ్మె నోటీసు ఇవ్వడం అందజేశారు ఈ సందర్భంగా పొదిల రామయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు ఒరగబెట్టింది ఏం లేదని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు ఊడిగం చేశారు తప్ప, పేదలను నిరుపేదలుగా చేశారనిప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మిన ఘనత బిజెపిదే అనిఅన్నారు ఆశ వర్కర్లకు ఎన్ హెచ్ ఎం కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని. పెన్షన్ ,ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వెంటనే ఆపాలి. ధరల పెరుగుదలను అరికట్టి ,నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉప సవరించుకోవాలిలి సామాజిక న్యాయాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు జయశ్రీ, లక్ష్మి, అమీనా, సుజాత, శకుంతల, సువర్ణ, చంద్రకళ, లక్ష్మి, గౌరమ్మ, కృష్ణవేణి, భాగ్యమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ లెవెల్ క్రీడా విభాగంలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం

### - ప్రిన్సిపల్ విజయ్ కుమార్




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** జోనల్ లెవెల్ క్రీడా విభాగంలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం ఎగురవేశారని శ్రీ చైతన్య ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు ఈనెల మూడవ తేదీన నిర్వహించిన, మహబూబ్ నగర్ జోనల్ లెవెల్ క్రీడా విభాగంలో అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరచారు. బాలుర జూనియర్ స్థాయి ఖోఖో విభాగంలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రథమ బహుమతి, బాలుర జూనియర్ స్థాయి కబడ్డీ విభాగంలో ద్వితీయ బహుమతిని అదే విధంగా బాలికల 100 మీటర్ల పరుగు పందెంలో మమత ప్రథమ బహుమతిని, ద్వితీయ బహుమతిని సిహెచ్ లహరి కైవసం చేసుకున్నారు.జోనల్ స్థాయి క్రీడా విభాగంలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను ప్రిన్సిపల్ విజయ్ కుమార్, అకాడమిక్ ఇంచార్జ్ డీన్ తిరుపతయ్య. రంజిత్.ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## శాంతి భద్రతలను పరిరక్షించేందుకు కృషి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయంగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బిజినేపల్లి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం బిజినపల్లి నూతన ఎస్సైగా నాగ శేఖర్ రెడ్డి తమ బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు అంతకుముందు గద్వాల జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వహించారని బిజినపల్లిలో ఎస్సైగా విధులు నిర్వహించిన రాములు అచ్చంపేటకు బదిలీపై వెళ్లారు.

## 7న ఎబివిపి చలో పాలమూరు యూనివర్సిటీ



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న విద్యారంగ సమస్యలపై చలో పాలమూరు యూనివర్సిటీ విజయవంతం చేయాలని జిల్లా కేంద్రంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ 15 సంవత్సరాలు గడుస్తున్నా కొత్త కోర్సులు ప్రవేశ పెట్టకపోవడం సిగ్గుచేటని యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ పీజీ కళాశాలలో ప్రయోగశాలలు బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.సెమిస్టర్ వైస్ కోడ్స్ ఫీజులు తక్కువ చేయాయాలని, వసతులు లేకుండా నడుస్తున్న డిగ్రీ పీజీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. యూనివర్సిటీలో హాస్టల్లో వసతులు మెరుగుపరచాలని, స్పెషల్ సప్లమెంటరీ ఏర్పాటు చేయాలని, వివిధ విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ తలపెట్టిన చలో పాలమూరు యూనివర్సిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ తేజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, కార్తీక్, అరవింద్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## మందిర నిర్మాణం కొరకు 25000 వేల రూపాయలు చందా ఇచ్చిన సంకపురం రాముడు



**అయిజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ తాలూకా అయిజ మున్సిపాలిటీ వరిధి లోని పర్దిపురం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ శ్రీ గురు అల్లిపీర స్వామి వారి శిష్య భజన మందిరం నిర్మాణం కొరకు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకపురం రాముడు ఇరవై ఐదు వేల రూపాయలు చందా సహాయార్థం ఇచ్చి తన మంచి మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు భజన బృందం వారు రాముడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిధి పురం గ్రామ ప్రజలు శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికళ్ శ్రీ గుడి అల్లిపీర స్వామి వారి శిష్య భజన బృందం సభ్యులు సంకపురం రాముడు అభిమానులు పాల్గొన్నారు.

# పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వెయ్యాలి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, రిపోర్టింగ్ సూపర్వైజర్లకు , అర్బన్ హెల్త్ స్టాఫ్ కు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ అధ్యక్షతన, సర్వ లెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజహర్ ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్మైజేషన్ గురించి డిస్టిక్ లెవెల్ వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుంది కాబట్టి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆరోగ్య కార్యకర్తలు అందరూ 0 – 5 సంవత్సరంల పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వెయ్యాలి అని తెలిపారు. మార్చి 4, 5వ తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ .శశికళ మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందరూ ముఖ్యంగా, హై రిస్క్ ప్రాంతాలైన, ఇటుక బట్టీలు, చేపలు పట్టే ప్రాంతాలు, కన్స్ట్రక్షన్ ఏరియాలో, అర్బన్ స్లం, మైగ్రేషన్ ప్రాంతాల్లో, ప్లాస్టిక్ బిందెలు, పూసలమ్మేవారు, బిచ్చగాళ్లు నివాసం ఉండే ప్రాంతాల్లో, ఉన్న 0 – 5 వయసు పిల్లలను తప్పనిసరిగా గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు ఆరోగ్య కార్యకర్తలు అందరూ ఫిబ్రవరి రెండో వారంలోపు ఇంటింటికి తిరిగి సర్వే చేసి,0–5 సంవత్సరం లోపు పిల్లల గురించి మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని తెలిపారు. మాత శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. స్రవంతి మాట్లాడుతూ, ముఖ్యంగా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే రూట్ – సూపర్వైజర్లు హై రిస్క్ ,ప్రాంతాలను తప్పనిసరిగా సందర్శించి, పర్యవేక్షణ చేయాలని, ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా 0 – 5 ఇయర్స్ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి , పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే .మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, జై తిరుమలేష్ రెడ్డి, టి. వరలక్ష్మి ,వెంకటేష్ నరసయ్య, పుష్ప పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలి

### - ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొల్లక్కలపల్లి పరుషరాముడు మాదిగ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ , అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకే ఇవ్వాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొలకలపల్లి పరుషరాముడు మాదిగ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా జనాభా కలిగిన మాదిగల కె ఇవ్వాలని డిమాండు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా మాదిగ అభ్యర్థులే విజయం సాధించారని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించాలని మాదిగల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో మాదిగలకు ప్రాతినిధ్యం తగ్గేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుంది. ఈ కుట్రలో మల్లు భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి, ఢిల్లీలో కొప్పుల రాజు , మల్లికార్జున్ ఖర్గే లు పాల్పడుతున్నారని, అందుకు సాక్ష్యంగా వర్ధన్నపేట చొప్పదండి చెన్నూరు సత్తుపల్లి స్థానాలలో మాదిగలకు కాంగ్రెస్ చేసిన అన్యాయంతో పాటు నిన్న ఎమ్మెల్సీ ఎంపికలో జరిగిన మోసంతో అది రుజువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల వేరే వ్యక్తులకు ఇస్తే ఓడగొడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి దయ్యపు కృష్ణ మాదిగ, జిల్లా కార్యదర్శి బండారు విష్ణు మాదిగ, సంజీవ్ మాదిగ, శ్రీరామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న చలో పాలమూరు యూనివర్సిటీ ముట్టడి కార్యక్రమం

### -పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలి -జిల్లా కన్వీనర్ కొండ్రెడ్డి చందు




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ కొండ్రెడ్డి చందు అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా ఒకపుడు వలసల జిల్లాగా వుంది అటువంటి జిల్లాలో ఉన్న పాలమూరు యూనివర్సిటీలో ఎక్కువ మొత్తంలో ఫీజులు వసులు చేస్తూ, ఎనో అక్రమాలకు పాల్పడుతూ బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు రాష్టంలో అతిపెద్ద యూనివర్సిటీ అయిన ఉస్మానియా యూనివర్సిటీలో కూడా లేని ఫీజులు,ఈ పాలమూరు యూనివర్సిటీలో ఉన్నాయి. ఈ యూనివర్సిటీ కింద ఉన్న అనుబంధ కాలేజీలు డిగ్రీ %ఢ%పీజీ కళాశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి డిమాండ్ చేశారు ముఖ్యంగా డిగ్రీ %ఢ%పీజీ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించాలి.సరైన వసతులు లేని డిగ్రీ %ఢ%పీజీ కళాశాల అనుమతులను రద్దు చేయాలి.యూనివర్సిటీ పరిధిలో ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వెంటనే రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి పాలమూరు యూనివర్సిటీ అనుబంధ పిజి సెంటర్లను బలోపేతం చేయడమే కాకుండా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెట్టాలి అన్నారు డిమాండ్ల సాధన కోసం విద్యార్థులందరం కలిసి ఫిబ్రవరి 7వ తారీకున చలో పాలమూరు యూనివర్సిటీ ముట్టడి కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మొక్తలా శాంతన్, అనిల్, మణిదీప్, బాలాజీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టండి : ఎంఈఓ లక్ష్మణ్ నాయక్



**పానగల్, మేజర్ న్యూస్ :** ప్రాథమిక పాఠశాలల స్థాయిలో ఉపాధ్యాయులు మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రాథమిక పాఠశాలల స్థాయి కాంప్లెక్స్ సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల వారీగా విద్యార్థుల సామర్థ్యాలపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో ఎంఈఓ సమీక్షించారు. ఎఫ్ఎల్ఎన్ అమలు, విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాదించేందుకు విద్యార్థుల చేత వర్క్ షీట్లను ప్రాక్టీస్ చేయించాలని, ప్రతి రోజు విద్యార్థుల హాజరు శాతం 80% పైగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అనంతరం తెలుగు ఇంగ్లీషు గణితం సబ్జెక్టుల వారిగా ఆర్పీలు బండి శ్రీనివాసులు రాఘవేంద్ర రామదాసు సురేందర్ రెడ్డి శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో సిఆర్పీలు గోవిందు భార్గవి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బీఎస్పీ కార్యకర్తగా నవాబ్ పేట యువకుడు గిరి




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈసీ సమావేశంలో మహబుబ్‌నగర్ జిల్లా నుండి ఉత్తమ బీఎస్పీ కార్యకర్తగా కాన్షీరాం అవార్డుకు గొరెంక గిరిఎన్నికయ్యారు. జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలం, లోకిరెవు గ్రామానికి చెందిన యువకుడు గొరైంక గిరి కి ఆదివారం రాంజీ గౌతమ్ జాతీయ కోఆర్డినేటర్ మెంబర్ అఫ్ పార్లమెంట్ రాజ్యసభ గిరిని సన్మానించి సర్టిఫికెట్ ఇచ్చారు పాల్గొన్నారు. గిరి లాంటి నాయకులు కార్యకర్తలు బహూజన రాజ్యం కోసం పాటు పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర నాయకులు జిల్లా ఇంఛార్జి రామచంద్రయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ అక్రమాలపై విచారణ చేపట్టండి - కలెక్టర్‌కు కౌన్సిలర్ల వినతి




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పై వస్తున్న అవినీతి, అక్రమాల ఆరోపణలపై ఎంక్వైరీ కమిటీ వేసి విచారణ జరపాలని కోరుతూ కొందరు కౌన్సిలర్లు సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత కొంతకాలంగా జడ్చర్ల మున్సిపల్ శాఖలో అవినీతి పేరుకుపోయిందని, అందుకు కారణం మీరంటే మీరంటూ రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో పాలకవర్గ సభ్యులు కౌనిలర్ శశికిరన్, చైతన్య చౌహాన్ ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు పాలకవర్గం తరుపున ఫిర్యాదు సమర్పించారు. అవినీతి, అక్రమాల పై విచారణ జరిపించి భాద్యుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఉన్న పిర్యాదులో కౌన్సిలర్ లు శ్రావణి, చైతన్య, శ్రీశైలమ్మ, కోనేటి పుష్పలత తదితరులు సంతకం చేయడం గమనార్హం.

## ఎల్‌ఓసి అందజేసిన - జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన నరిసింహులు కు వైద్య సేవల నిమిత్తం ఎల్‌ఓసి పాత్రని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,రాఘురామి రెడ్డి, అనంతపురం రాములు,జలీల్,అమీన్ తదితరులు ఉన్నారు.

## సోషల్ ఫోరం టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానంలో నిలిచిన కేతేపల్లి విద్యార్థిని యశోద



**పానగల్, మేజర్ న్యూస్ :** సోషల్ పురం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో మండల పరిధిలోని కేతేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని యశోద ప్రథమ స్థానంలో నిలిచింది. సోమవారం ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పాఠశాల కు చెందిన పదవ తరగతి విద్యార్థిని యశోదను మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అభినందించారు. యశోదను ప్రేరణగా తీసుకొని మిగిలిన విద్యార్థులందరూ బాగా చదవాలని, విద్యార్థులందరూ సక్రమంగా పాఠశాలకు రావాలని అప్పుడే విద్యాభ్యాసం సార్థకమవుతుందని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ విద్యార్థులకు వివరించారు. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రావణ్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన నేతాజీ యువజన సంఘం సభ్యులు



**మూసాపేట్ మేజర్ న్యూస్,** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో కొత్త ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సుజాతను సోమవారం మూసాపేట గ్రామ నేతాజీ యువజన సంఘ%శీ% అధ్యక్షులు కృష్ణ మరియు సంకలమద్ది గ్రామ యువకులు సంఘం సభ్యులు ఎస్సైని శాలువా ఘనంగా సన్మానించారు. ఎస్సైమాట్లాడుతూ నేతాజీ యువజన సంఘ సభ్యులు, మండలంలోని ఆయా గ్రామాల్లో గల యువ సంఘుల సభ్యులు గ్రామాల్లోని ఆదర్శంగా ఉండి విద్యార్థులకు విద్యపై హవగాహన కల్పించి ఎలాంటి ప్రబొదలకు బానిసలు కాకుండా సంఘాల ద్వారా యువకులకు తల్లిదండ్రులను గౌరవించడం పెద్దలను మర్యాదపూర్వకంగా నడుచుకోవడం లాంటి సరైన పద్ధతులను ఆచరించేటట్టుగా అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలోసంకల్ మద్ది గ్రామ ఉపసర్పంచ్ కోట్ల రవి మూసాపేట నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు కృష్ణ, దాసరి వెంకటేష్, రజనీకాంత్, సతీష్, ముక్తార్ ,ఆరిఫ్, హర్షద్ శ్రీనివాసులు రవి శేఖర్ నాగరాజు మనోహర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము



**పానగల్, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము కోరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సమ్మె నోటీసును ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యవంశం రాము మాట్లాడారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతన్న, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఏటా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ హుసే లేకుండపోయిందాన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఫలితంగా స్థిరమైన వేతనం, పని భద్రత ఉపాధి కరువైపోయింది. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలన్నిటిని యధావిధిగా కొనసాగించాలన్నారు. విధినిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి నష్టపరిహారంగా రూ.10 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని అయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు సుగ్రీవుడు. మండల ఉపాధ్యక్షులు రంగస్వామి, ఎల్లయ్య, బాలకృష్ణ. శివరాజ్. మండల నాయకులు చంద్, గోవిందు. నాగులు. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గిరిజన సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పాలమూరు పట్టణ కేంద్రంలోని కీర్తి "శేషులు" రామావాత్ పంతు నాయక్ గిరిజన భవన్లో జిల్లా గిరిజన సేవా సంఘం - మహబూబ్ నగర్ జిల్లా 17 మండలాలతో కూడిన కమిటీని కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఏకగ్రీవ కార్యవర్గం ఎన్నికల కమిటీకి కేళావత్ శేఖర్ నాయక్ అధ్యక్షత వహించారు జిల్లా గిరిజన సేవా సంఘం - ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి , మాజీ జెడ్పిటిసి కేళావాత్ శేఖర్ నాయక్ అధ్యక్షతన ఈ కార్యవర్గమును కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా దేవ్సోత్ లక్ష్మణ్ నాయక్,ప్రధాన కార్యదర్శిలుగా ముడావత్ ప్రతాప్ నాయక్, కేళవత్ రమేష్ నాయక్ కోశాధికారి కిషన్ పవార్, రూడావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు, సభవాత్ డాక్య నాయక్, ఆమ్గోత్ గోవింద్ నాయక్, పాత్లవాత్ గోపాల్, ఎరుకుల వెంకటేష్, శాంతి రంగ్య నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శెరావత్ రాజేష్ నాయక్ ఢాడి, అసోసియేట్ అధ్యక్షులు విస్లావత్ కిషన్ నాయక్ సోషల్ మీడియా ఇంచార్జ్ కాట్రావత్ చందర్ రాథోడ్ కార్యనిర్వాహక కార్యదర్శి మేగావత్ మనోహర్ నాయక్, సెక్రటరీలు సభావాత్ రామకృష్ణ దేవావాత్ రాజు నాయక్ ఢాడి, ప్రభు చౌహన్ ఖత్రావాత్ సూర్య నాయక్, అంగోత్ శంకర్ నాయక్ శ్రీమతి లక్ష్మీ బాయి, జాయింట్ సెక్రటరీలుఅనిల్ నాయక్, కాట్రావత్ శంకర్ నాయక్, సభావత్ కుమార్ ధరావత్ నరసింహ నాయక్, పాత్లవాత్ తిరుపతి నాయక్, కాట్రావాత్ హరిచంద్ నాయక్, జయప్రద,న్యాయ సలహాదారులు, విస్లావత్ మోహన్ లాల్ ,వద్యా గోపాల్ నాయక్,ఆడిటర్, విస్లావత్ మోహన్ లాల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీనివాసులు చిన్నయ్య ఈ నూతన ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొన వారురామావత్ రవిరాతోడ్, సంతోష్ నాయక్ గోర్ సిక్వాడి ఛత్రపతి వివిధ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్, మేజర్ న్యూస్ :** ఈనెల 4న నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు ,17 సంవత్సరాలు లోపు బాల బాలికలకు జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకిల్ రేస్ 2 కి.మీ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు ఈనెల 5న మక్తల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ.జి.చంద్రశేఖర్, యస్.ఐ,వై. భాగ్యలక్ష్మిరెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతి, మెడల్స్ ను అందజేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. సిఐ జి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడాకారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని క్రీడలకు మా వంతు సహకారాన్ని అందిస్తామని సైకిలింగ్ పోటీలను సొంత ఖర్చులతో నిర్వహించిన విశ్రాంత పీఈటి బి గోపాలమును సీఐ ,జి. చంద్రశేఖర్ అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం పొందిన బాల బాలికలను మార్చి మూడో వారంలో జరుగు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపుతామని బి.గోపాలం తెలిపారు. మక్తల్ సీఐ,జి . చంద్రశేఖర్ ను బి.గోపాలం ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన 17 సంవత్సరాల లోపు బాలురు, ఆదర్శ్, నిఖిల్ రేడియంట్ స్కూల్ బాలికలు:-అనిత, లిటిల్ ఏంజిల్స్ అక్షర రేడియంట్ స్కూల్ 14 సంవత్సరాల లోపు బాలురు:- శ్రీ చాతుర్య అక్షర స్కూల్ ప్రకాష్ డివిఎం సాయి హర్షిత్ అక్షర స్కూల్ బాలికలు, రాజేశ్వరి గర్ల్స్ స్కూల్ కీర్తి యం జె పి ఎంపికైనట్లు కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కావలి ఆంజనేయులు, పి ఈటిలు అమ్రేష్, రమేష్ కుమార్, రాఘవేందర్, రాకేష్ శర్మ, జగదీష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఈ నెల16నదేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు





**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16నదేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పిలుపునిచ్చారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించకూడదని డిమాండ్ చేశారు ప్రమాద బీమా 10 లక్షల కు పెంచాలని అంగవైకల్యానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రసూతి పెళ్లిళ్లకు ఇచ్చే కానుకను లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు పెన్షన్ ఐదు వేల రూపాయలు ఇవ్వాలని ముడి సరుకు ధరలు తగ్గించాలని ఇసుక కంకరలాంటి వాటికి ధరలు అమాంతం పెరిగాయని తగ్గించాలని కోరారు అసంఘటిత కార్మికులకు యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీం ప్రవేశపెట్టాలని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఆపాలని ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని 14 ముఖ్యమైన వస్తువులను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు లేబర్ కోర్టులను రద్దు చేయాలని కార్మికుల యొక్క హక్కులను కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోశాధికారి అశోక్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాముడు శ్రీనివాస్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ శ్రీనివాస్ యాదయ్య రామకృష్ణ శివ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు జిల్లా కోశాధికారి ఎండి హమ్మద్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు అధ్యక్షులుగా జే గంగన్న గౌరవ అధ్యక్షులుగా ఎం శివరాజు ఉపాధ్యక్షులుగా శివయ్య ,సోనీ ప్రధాన కార్యదర్శిగా సూరయ్య కోశాధికారిగా ఎస్ అర్జున్ కార్యదర్శులుగా బాలస్వామి మధు అలివేలమ్మ శేషయ్య రాజేశ్వరి రాధ లను ఎన్నుకున్నారు నూతన కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కమిటీ ఒక ఏడాది పాటు కొనసాగుతుందని పరి శీలకులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** పోలికే పహాడ్ గ్రామానికి చెందిన బధ్ధం బాల కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి పంపించిన ఐదువేల రూపాయలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన బాలకృష్ణయ్య సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్యశిలారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి 5వేల రూపాయలను పంపించగా మాజీ ఎంపిటిసి మాజీ ఉపసర్పంచి వార్డు సభ్యులు అందజేశారు.

## టిటియు క్యాలెండర్ ఆవిష్కరణ



**పానగల్, మేజర్ న్యూస్ :** తెలంగాణ టీచర్స్ యూనియన్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్‌ను సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పన కోసం వెంటనే కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీడిపల్లి ఉర్సు జాతరకు ఏర్పాట్లు పూర్తి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో ఈనెల 6 వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. ఈనెల 6వ తేదీన మంగళవారం రోజున రాత్రి 10 గంటలకు ఖాజా బందే నవాజ్ దర్గాలో గంధం ఎక్కించబడును, పరిసర ప్రాంతాల నుండి మార్చాల,రాచాలపల్లి, వెంకటపూర్, ఎల్లికట్ట, జిడిపల్లీ, రేవల్లి, మాధారం, సిర్సవాడ,కుర్మిద్ద పలు గ్రామాల నుంచి గంధం (సందల్) దర్గాలో సమర్పిస్తారని నిర్వాహకులు ఖాజా జియవుద్దిన్,పాషా మైనొద్దిన్,తాజుద్దీన్, నజీరొద్దిన్, నసీరోద్దిన్, బషీరొద్దిన్,మహిముద్, జలీల్, మోయిన్ ఖాన్,బాబా తెలిపారు. తేదీ 7వ తేదీన బుధవారం ఫాతేహలు, కందూర్ల కార్యక్రమాలు,8 తేదీన గురువారం రోజున దివ్య ఖురాన్ పఠనము సమాప్తం కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

## నూతన ఎస్సైను సన్మానించిన బహుజన సేన జిల్లా అధ్యక్షుడు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల రూరల్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎ. పర్వతాలును బహుజన సేన గద్వాల జిల్లా అధ్యక్షుడు దానయ్య సోమవారం కలిసి పూల బొకే ,శాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ.. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదార్లకు సమన్యాయం అందించాలని కోరినట్లు తెలిపారు. ఎస్సై పర్వతాలు సనుకూలంగా స్పందిస్తూ.. భారత రాజ్యాంగం ప్రకారం నాకు ఇచ్చిన బాధ్యతలను సాధ్యమైనంత వరకు పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సానుకూలంగా ఉండి గద్వాల మండలం ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు పడతానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, శివరాజ్, శ్రీను, డేవిడ్, ఇమనెలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సాయిని పల్లి గ్రామంలో జరుగు తున్నటువంటి ఉపాధి హామీ పనులను మండల ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు పనులు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వేసవి సమీపిస్తుండడంతో తగు జాగ్రత్తలు పాటించాలని కూలీలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాముల నాయక్ ఏపీవో మల్లికార్జున్ టీ రమేష్ ఎస్ఏ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## గొర్రెల పథకం అమలుకు డీడీలు కట్టిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి - జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత కు వినతి పత్రం



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల గొర్రెలపథకం గత భారస ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేటికీ గొర్రెల లబ్ధిదారులకు డిడి లు కట్టిన బాధితులకు పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ జరగలేదు. పథకం అందేలా చూడాలాని గొల్ల కుర్వ సంఘం నాయకులు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితా కు వినతిపత్రం అందజేశారు. అందజేసిన వారిలో జంగంపల్లి శీను, వెంకట్రాములు, కొండేరు మధు కురువ మధుతదితరులు ఉన్నారు.

## గొర్రెల పథకం అమలుకు డీడీలు కట్టిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి -కలెక్టర్ కు వినతి పత్రం



**నారాయణపేట మేజర్ న్యూస్ :** గొర్రెలపథకం కింద గత ప్రభుత్వం హయాంలో గొల్ల కాపరులు గొర్రెల కోసం డిడి లు కట్టిన బాధితులకు పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ జరగలేదు దీంతో భాదితులు గొల్ల కుర్వ సంఘం నాయకులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష కు సోమవారం వినతిపత్రం అందజేశారు అందజేసిన వారిలో పెరపల్ల చందు సింగారం యాదవ సంఘం భాదితులు ఉన్నారు.

## నూతన సీఐ , ఎస్ఐ లకు ఘన సన్మానం





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** బదిలీపై వచ్చిన నూతన సీఐ నాగభూషణరావు ను, టౌన్ ఎస్ఐ జయన్నలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6 వార్డు కౌన్సిలర్ కంచరవి, కుల సంఘాలనాయకులు ఎర్రమన్నెం, నందిమల్ల తిరుమలయ్య, సింగల్ విండో డైరెక్టర్ బ్రహ్మన్న, రంగం ఆంజనేయులు, జి వెంకటయ్య, జి స్వామి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఇటిక్యాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి వెంకటేష్

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎస్సైగా వి వెంకటేష్ సోమవారం రోజు బాధ్యతలు చేపట్టారు గతంలో వి వెంకటేష్ గద్వాల జిల్లాలోని కేటి దొడ్డి మండలంలో విధులు నిర్వహించడం జరిగింది. అనంతరం ఇటిక్యాల మండలానికి బదిలీపై వచ్చారు ఈయన 2014లో ఎస్సై భర్తీ కావడం జరిగింది. గతంలో గల ఎస్సై అశోక్ బాబు జడ్చర్లకు బదిలీపై వెళ్లడం జరిగింది. ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు నియమాలు తప్పకుండా పాటించాలని ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వహించాలని చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు తమకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలి : ఏడిఏ చంద్రశేఖర్



**లింగాల, మేజర్ న్యూస్:** రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించి విధిగా రసీదులను ఇవ్వాలని అచ్చంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు చంద్రశేఖర్ ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులకు సూచించారు. సోమవారం మండల కేంద్రమైన లింగాలలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను( ఫర్టిలైజర్ షాపులు) తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ డీలర్లు ప్రభుత్వ నిబంధనాల ప్రకారం దుకాణాల ద్వారా అమ్మకాలు సాగిస్తూ ఎరువుల నిల్వలు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన ఎరువులను సరఫరా చేసి కొనుగోలు చేసిన వారికి తప్పకుండా రసీదులు నివ్వాలని తెలిపారు. ఎరువుల అమ్మకాలు పాయింట్ ఆఫ్ సెల్ మిషన్ ద్వారానే చేయాలన్నారు. ధరల పట్టిక బోర్డులను అందరికీ కనిపించేలా పెట్టాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఏవో నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీస్ ను కమిషనర్ కు అందజేసిన ఒప్పంద కార్మికులు



**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ నందు పురపాలక సంఘం సిఐటియు మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 16వ తేదీన తలపెట్టిన సమ్మె నోటీస్ ను అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న కమిషనర్ నిత్యానంద్ లకు మున్సిపల్ కార్మికులు నోటీస్ ను అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరును నిరసిస్తూ మూకుమూడిగా సమ్మెకు దిగుతున్నామని ప్రభుత్వం స్పందించకపోతే అమ్మని కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మహేంద్రనాథ్, టౌన్ ప్రెసిడెంట్ ఎస్.నరేష్, యూనియన్ ప్రతినిధులు యాకోబు,రామకృష్ణ, వీరేష్,రవి కుమార్,సుందర్ రాజు, వినోద్, సురేందర్, ప్రకాష్ ఇతర కార్మికులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



**గండీడ్ మేజర్ న్యూస్:** ఉమ్మడి గండీడ్ మండలానికి సంబంధించిన ఉపాధి హామీ పనులపై గండీడ్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ అదనపు పిడి జకీయ సుల్తానా హాజరై 2022-2023 సంవత్సరానికి జరిగిన పనుల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లను, పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పనులలో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలతో పాటు రికవరీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి ప్రేమలత,అంబుడ్స్ పర్సన్ సంతోష్,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీవో హరిశ్చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి : ఏడిఏ సక్రియ నాయక్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని ఉన్న రైతులు తమ పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ఏడిఏ సక్రియ నాయక్ తెలిపారు. సోమవారం రోజు అలంపూర్ మండలం లోని బుక్కాపురం గుందిమల్ల బైరంపల్లె తదితర గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులు వేసుకున్న తమ పంటలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. యాసంగి సీజన్లో సాగువైన వివిధ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆన్లైన్లో సాగు అయిన పంటల వివరాలను పంటల నమోదు యాప్ నందు సరిచేసి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ప్రధానంగా మొక్కజొన్న యాసంగిలో కంది సాగు వలన లాభాల గురించి రైతులకు సూచించారు. ఈయన వెంట విస్తీర్ణ అధికారి ఎన్ సాయిరాం రైతులు తదితరులు ఉన్నారు.

## కేవిపిఎస్ డైరీ ఆవిష్కరించిన అల్లంపూర్ ఎస్సై నాగరాజు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** 26 ఏళ్ల కెవిపిఎస్ సామాజిక ఉద్యమ ప్రస్థానంలో డైరీ ప్రచురించడం వల్ల అది సామాజిక ఉద్యమకారులకు కరదీపికగా ఉంటుందని అల్లంపూర్ ఎస్సై నాగరాజు అన్నారు సోమవారం అల్లంపూర్ పోలీస్ స్టేషన్ లో 2024 సంవత్సరం డైరీ ని ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవిత ముఖ్య ఘట్టాలు రాజ్యాంగం కల్పించిన చట్టాలు జీవోలు అనేకం ప్రచురించి సామాజిక ఉద్యమకారుల చేతుల్లో ఒక కరదీపికగా ఉంటుందని అన్నారు మహాత్మా జ్యోతిబాపూలే అంబేద్కర్ కెరియర్ రామస్వామి కారల్ మార్క్స్ లాంటి మహనీయుల ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలని అంటరానితనం కుల వివక్ష నిర్మూలనకు మహనీయులు ఎంతో కృషి చేశారని అన్నారు డైరీ ప్రచురించిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులను అభినందించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అల్లంపూర్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి కార్యదర్శి నాగరాజు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న నరసింహ గంగన్న హెడ్ కానిస్టేబుల్ సుంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర కమిటీ మెంబర్‌గా కుమార్ నాయక్ - నియామక పత్రాన్ని అందజేసిన కోటా నాయక్



**బాలానగర్ మేజర్‌న్యూస్ :** గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్ర కమిటీ మెంబర్ గా బాలానగర్ మండలం ఉమ్మడి గౌతపూర్ గ్రామానికి చెందిన సభవట్ కుమార్ నాయక్ ఎన్నిక కావడం జరిగిందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా ఎన్ వై కే కేంద్ర కార్యాలయంలో అధికారి కోట నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగిందని సభావాట్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో నెహ్రూ యువ కేంద్రం కమిటీ మెంబర్ గా నియమించినందుకు కుమార్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిందితులకు జైలు శిక్ష

**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన ముంత శశిరేఖమ్మ అనే మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించిన కేసులో నాగర్ కర్నూలు జిల్లా కల్వకోలు గ్రామానికి చెందిన మొగిల్లా గోపాలకృష్ణ, వెంకటయ్య లకు సంవత్సరం ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ వనపర్తి అడిషనల్ జెఎఫ్సిఎం కోర్టు జడ్జి బి. రవి కుమార్ సోమవారం తీర్పును వెల్లడించారని పానగల్ ఎస్సై వేణు ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్, మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఉప్పర్ పల్లి గ్రామంలో యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు, యువకులకు సీసీ కెమెరాలు, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు చే అనుకోకుండా మోసపోతే వెంటనే 1930 కి లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు యువకులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి న సెలవుదినం గా ప్రకటించాలని యం ఎల్ ఏ కు వినతి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** సంత్ సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్ ఎల్ ఏ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ టౌన్ ఉత్సవ కమిటీ సభ్యులు రాముడు నాయక్ సీతారాం నాయక్, దాసు నాయక్ వాలేందర్ నాయక్, రాజేష్ నాయక్ శంకర్ నాయక్ బాలాజీ నాయక్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న మేస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలి -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్లో ఎస్ఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక విద్యార్థికి రోజుకు 30 రూపాయలు ఇవ్వడం వలన నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెట్టడం లేదని వారన్నారు 30 రూపాయలకు కనీసం ఉదయం పూట టిఫిన్ వచ్చే పరిస్థితి లేదన్నారు. స్కాలర్ షిఫ్ తో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే హాస్టల్లో వసతి కల్పించాలని వారు అన్నారు పేద విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలో చదివే విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు స్కాలర్షిప్ హాస్టల్ కు అటాచ్మెంట్ చేసిన తర్వాత కాలేజీల్లో డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతిరోజు ఒక గుడ్డు ఒక అరటిపండు ఇవ్వాలని, కాస్మోటిక్ చార్జీలు ప్రతి విద్యార్థికి 100 రూపాయలు మాత్రమే ఇస్తుందన్నారు.కాబట్టి ఈనెల నుండి 150 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఏడు నెలల నుంచి హాస్టల్ వార్డెన్ లకు బిల్లులు రాక అప్పులు తెచ్చి హాస్టల్లను నడుపుతున్నారని పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్ పోస్టులను వర్కర్ పోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరాలని వారన్నారు ఎస్ఎఫ్ఐ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాల కోసం 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్ర నగరంలో డిసెంబర్ 29 30 31 తేదీలలో ఏర్పడిందని వారన్నారు అధ్యయనం పోరాటం అనే నినాదాలు ఎంచుకొని నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాల కోసం ఎస్ఎఫ్ఐ పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెళుకువలు పాటిస్తే ఆంగ్లభాష సులువు : లింగాల హై స్కూల్ హెచ్‌ఎం శేఖర్



**లింగాల ,మేజర్ న్యూస్:** విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకుంటూ చదువులో రాణించాలని, మెలకువలు పాటిస్తే ఆంగ్ల భాషను సులువుగా నేర్చుకోవచ్చునని లింగాల హై స్కూల్ హెచ్ఎం శేఖర్ అన్నారు. సోమవారం మండల స్థాయి లో ఇంగ్లీష్ భాష పై స్పెల్ విజార్డ్, డ్రామా కాంపిటీషన్ జడ్పీహెచ్ఎస్ లింగాల పాఠశాల నందు ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆంగోతు శ్రీను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కాంపిటీషన్ కు సంబంధించిన పరీక్ష పేపర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించడానికి ఎటువంటి పోటీ పరీక్షలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు చేయూతనందిస్తూ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వివిధ స్థాయిలలో పోటీల నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం ఆదర్శనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాల హాజరవుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరుచుకొని చదువులో రాణించాలని కోరారు. ఈ పోటీ పరీక్షలో లింగాల హై స్కూల్, కేజీబీవీ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు పోటీ పరీక్ష రాశారు. లింగాల హై స్కూల్ 9వ తరగతి విద్యార్థి కే. శివ ప్రతిభ కనబరుచుతూ మొదటి స్థానంలో నిలిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరవింద, వెంకటరాజు, పి.డి స్వరూప, నిరంజన్, అస్రఫ్. తదితరులు పాల్గొన్నారు.

## సిఐ, యాస్.ఐ,ని కలిసిన బి.ఆర్.యస్ నాయకులు



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో నూతన సిఐ,యస్.ఐ, లను పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మక్తల్ మండలంలో శాంతి భద్రతలు దొంగతనాలు విషయంలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు మంచి సేవలు అందించాలని పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రాజుల ఆశిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మక్తల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాగనూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, పసుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్.బి నాయుడు, ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ శివకుమార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పెద్దమందడి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా, బదిలీపై వచ్చిన శివకుమార్ ని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి. పెంటన్న యాదవు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్దమందడి మండల పరిధిలో శాంతి భద్రతలకు ఎల్లప్పుడూ పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరిస్తామని, మీ ద్వారా పోలీస్ సేవలు ప్రజలకు మరింత దగ్గర కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి. పెంటన్న యాదవ్, ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్, మండ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్, రామ్ సింగ్ నాయక్, మన్యంకొండ, పార్టీ సీనియర్ నాయకులు. ఐ.ప్రవీణ్ రెడ్డి, మంగంపల్లి వెంకట్ రెడ్డి, బాజా శ్రీనివాసులు, విజయ్, జగత్ పల్లి ఉషనాయ్య, రాములు యాదవ్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, కావలి వెంకట్ విష్ణువర్ధన్ రెడ్డి, ఉషనయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా ఫేర్వల్ వేడుకలు




**అలంపూర్ మేజర్ న్యూస్ :** స్థానిక అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో 2023- 24 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 'అల్ వీదా' అనే పేరుతో వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటి, రెండు తరగతులలో పాఠశాలలో చేరి పదవ తరగతి వరకు ఇక్కడే చదివిన విద్యార్థులకు మెమొంటోలు ,కానుకలు ఇచ్చి సత్కరించారు. 2023-24 విద్యాసంవత్సరంలో బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్, అకాడమిక్ ఎక్సలెన్స్ విద్యార్థులకు షాషాలు కప్పి బహుమతులు ఇచ్చారు. 2023 24 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో చక్కని ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా బహుమతులు ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పాటలు, నృత్యాలు, స్కిట్లను కళ్ళకు కట్టే విధంగా అలరించారు. విద్యార్థులు పాడిన వీడ్కోలు పాట మనసును ఆకట్టుకున్నది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి .నాగలక్ష్మి మాట్లాడుతూ బాల్య జీవితంలో ఎంతో మధురమైనదని అది తిరిగి రాదని గుర్తుగా నిలిచి ఉంటుందని ఈ దశలో ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికను వేసుకొని దాని కోసం అహర్నిశలు కష్టపడాలని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి. రవి ప్రకాశ్ గారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణయే ఒక ఉన్నత లక్ష్యాన్ని సాధించి పెడుతుందని దానిని విస్మరించరాదని, రాబోయే పదవ తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆ బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ ఆశీస్సులు సదా విద్యార్థులపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదు పై వెంటనే చర్యలు చేపట్టాలి - జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదుపై త్వరితగతిన విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని, అలాగే సివిల్ వివాదాలు పోలీస్ స్టేషన్ లలో పరిష్కరించబడవు అనే విషయాన్నీ పిర్యాదులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చిన 10 పిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని, సునిశితమైన అంశాలకు సంబంధించిన పిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, సివిల్ వివాదాలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకునేటట్లు పిర్యాదు దారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదుల లో 1).భూ వివాదాలకు సంబందించి 05 పిర్యాదులు, 2). వేదింపులకు సంభందించి 02పిర్యాదు. 03. ఇతర అంశాలకు 03 సంబంధించి ఫిర్యాదులు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



**పెద్దమండడి, మేజర్ న్యూస్ :** పెద్దమండడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణ కొరకు తగిన సూచనలను చేసి యోగ, ధ్యానం సాధన చేయడం వల్ల సాధారణ ప్రసవాల పరిమితి పెంచవచ్చని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. పేషంట్ లను కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందిస్తున్న సేవల గురించి తెలుసుకుని, ఎక్కువగా సిరి ధాన్యాల ఆహారం తీసుకోవటం వల్ల మన ఆరోగ్యం మనం కాపాడు కోవచ్చునని, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి, చెట్లను సంరక్షించాలని, ఎక్కు వగా పండ్ల మొక్కలను, కూరగాయల మొక్కలను పెంచాలని, చెట్లకు పాదుకల తీసి చెట్లు ఎత్తున పెరిగేటట్లు చూడలని సూచించారు. గంబూషియా చేపల సంరక్షణ చూసి జిల్లా అంతట పంపిణి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టరు మంజుల, సూపర్వైజర్ ఓంప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాండ్ర గ్రామంలోని శివాలయ దేవస్థానంలో శివ స్వాములతో కలిసి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాయితీ ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ శివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాడి పంటలతో సుభిక్షంగా కలిసిమెలిసి ఉండాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు ఉన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు నందు ఉద్యోగాల ప్రకటన : కాంట్రాక్ట్ పద్ధతిలో కోర్టు ఉద్యోగాలు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ఫర్ ఎక్స్ పిడిటిఎస్ ట్రయిల్ అండ్ డిస్పోజల్ ఆఫ్ రేప్ అండ్ ఫోక్సో ఆక్ట్ నందు కాంట్రాక్ట్ పద్ధతిలో రెండు సంవత్సరాల కాల వ్యవధి తో పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డి. సురేష్ బాబు ప్రకటన విడుదల చేశారు. 1. స్టెనోగ్రాఫర్ గ్రేడ్-3. అర్హతలు: ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణత. తెలంగాణ ప్రభుత్వం చే నిర్వహించబడిన టెక్నికల్ ఎగ్జామ్ నందు ఇంగ్లీష్ టైప్ రైటింగ్ హైయర్ గ్రేడ్ 45 %షజూఎ% ఉత్తీర్ణత. తెలంగాణ ప్రభుత్వం చే నిర్వహించబడిన టెక్నికల్ ఎగ్జామ్ నందు ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ లో హైయర్ గ్రేడ్ ఉత్తీర్ణత. కంప్యూటర్ పరిజ్ఞానం. జీతం: నెలకు 19500/-. 2. డ్రైవర్ అర్హతలు: పదవ తరగతి లేదా తత్ సంబంధమైన అర్హత కలిగివుండి తెలుగు హిందీ లేదా ఉర్దూ మరియు ఇంగ్లీష్ చదవడానికి రాయడానికి వచ్చి ఉండాలి. లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. జీతం:19500/- 3. ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్ ) అర్హతలు: ఏడో తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి ఉండాలి. జీతం:15600/- వయస్సు పరిమితి. 01.07.2023 నాటికి 18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,ఈడబ్ల్యూఎస్ వారికి ఐదు సంవత్సరాల సడలింపు. వికలాంగులకు10 సంవత్సరాల సడలింపు. జతపరచవలసిన డాక్యుమెంట్స్ 1 విద్య అర్హత పత్రాలు, 2 జనన ధ్రువీకరణ పత్రం 3కుల ధ్రువీకరణ పత్రం 4 ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కార్డ్ 5 స్థానిక ధ్రువీకరణ పత్రం 625/- రూపాయల స్టాంపు కలిగిన సెల్ఫ్ అడ్రస్ కవర్. దరఖాస్తులను ఆర్డినరీ పోస్ట్, స్పీడ్ పోస్ట్, కొరియర్ ద్వారా మాత్రమే పంపాలి. డైరెక్టుగా తీసుకొనబడదు. దరఖాస్తుదారులు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, నాగర్‌కర్నూల్. చిరునామాకు 16.02.2024 సాయంత్రం ఐదు గంటల వరకు పంపగలరు.

## రూ 36 కోట్ల ప్రసాదం భవనం పనులను పరిశీలించిన అధికారులు

- ఇప్పటికీ 12 కోట్ల రూపాయలు మాత్రమే నిధులు మంజూరు అయ్యాయి
- పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశించిన ప్రిన్సిపల్ సెక్రటరీ





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి తెలంగాణ రాష్ట్రంలోనే అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో విరాజిల్లుతున్నది. ఈ పుణ్యక్షేత్రంలోని వేలాది మంది భక్తులు ఈ ప్రాంతానికి జోగులాంబ అమ్మవారిని బాల బ్రహ్మేశ్వర స్వామి, నవబ్రహ్మ ఆలయాలను ,దర్శించుకోవడానికి ప్రతిరోజు తరలివస్తుండడంతో కేంద్ర ప్రభుత్వం ప్రసాదం స్కీం కింద భక్తుల సౌకర్యార్థం కొరకు రూ 36 కోట్ల 73 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఆలయాలకు వచ్చే భక్తుల కొరకు విశ్రాంతిభవనం ,అద్దె గదులు ,అన్నదాన సత్రం ,లాంటి గదులను ఏర్పాటు చేస్తున్నడంతో సోమవారం రోజు టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కలెక్టర్ శైలజ రామయ్య రూ, రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ కలెక్టర్ భారతి హెూలీ కేరి, ప్రసాదం స్కీం పనులను పరిశీలించారు. మూడు ఎకరాల 41 గుంటలో జరుగుతున్న ప్రసాదం స్కీం పనులను పరిశీలించిన అధికారులు పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను త్వరగా వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. 2024 ఫిబ్రవరి చివరికి అంతా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిపోయిన ఎలక్ట్రికల్, పెయింటింగ్ ,ఫ్లోరింగ్ ,సిసి రోడ్లు పనులను త్వరగా పూర్తిచేసి భక్తులకు సౌకర్యం కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకు రూ 12 కోట్ల రూపాయలు మాత్రమే నిధులు వచ్చాయని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకు వెళ్లారు. యోగ నరసింహస్వామి ఆలయం త్వరగా పూర్తి చేయాలని అధికారులు తెలిపారు. తెలంగాణ హరిత టూరిజం లో ఫ్లోరింగ్ కు సంబంధించి 12 రూములు మరమ్మతులు చేయాల్సి ఉన్నదని అట్టి పనులు నిధులు మంజూరు అయిన వెంటనే ప్రారంభిస్తామని తెలంగాణ హరిత టూరిజం అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకోవడానికి రాగ వారికి ఆలయ చైర్మన్ చిన్ని కృష్ణయ్య యువ పురంధర్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు డిండిగల్ ఆనంద్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి స్వామివారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న అన్నదాన సత్రం ను ప్రిన్సిపల్ సెక్రెటరీ పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు చేపట్టుటకు పురాతత్వ శాఖ వారిచే తగు అనుమతులు ఇప్పించాలని ఆలయ ఈ ఓ పురేందర్ కుమార్ ,చైర్మన్ చిన్న కృష్ణయ్య అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ఎస్ .ఈ .సింహజీద్దీన్, ప్రాజెక్టు జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, డి .ఈ .ధనురాజ్, ఆర్కలాజికల్ ఎస్సీ నాగరాజ్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటనారాయణ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి, అడివప్ప, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో అంత అవినీతే.. : టిజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గత బీఆర్ఎస్ పాలనలో అంత అవినీతే జరిగిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కొంతమంది నాయకులు పదవులను అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా పనిచేశారని, ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని అవేదన వ్యక్తం చేశారు, అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు స్వేచ్ఛను కోరుకున్నారని నేడు అదే జరిగిందని కోదండరాం తెలిపారు. బిఆర్ఎస్ ఓటమితో తలకెక్కిన భారం దిగిందని ప్రజలు పేర్కొంటూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. ఆంక్షలు లేని పాలనను ప్రజలు కోరుకున్నారని కోదండరాం స్పష్టం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటికే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు కోదండరాం వెల్లడించారు. గత పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలనను గాడిన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. వివిధ సమస్యలను అధ్యాపకులు, నాయకులు కోదండరాం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కోదండరాం ను పలువురు శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ సమావేశంలో సదానందం గౌడ్, పెద్దయ్య యాదవ్, తాండ్ర రంగారెడ్డి, పల్లె వినయ్ కుమార్, శ్యాం ప్రసాద్ రెడ్డి, అరుణ్ కుమార్, వెంకటేష్, రేష్మ, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

## పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ



**వంగూరు మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో గల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఆయన సోమవారం మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల కు కావలసిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో గల ఇబ్బందుల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దీంతోపాటు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ ఎంపీ ఓ కృష్ణ పంచాయతి రాజ్ ఏఈ మణిపాల్ వైస్ ఎంపీపీ సంధ్య మాజీ సర్పంచి ఝాన్సీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య నాగరాజు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903